విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 22, జనవరి 2023

బోసిపోయిన జగనన్న కాలనీలు

విశాలాంధ్ర - కొత్తపల్లి : జగనన్న కాలనీలు బోసిపోయాయని, ప్రభుత్వం గృహ నిర్మాణాల కోసం అందించే చాలీచాలని నిధులతో లబ్ధి దారులు ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు రావడంలేదని సీపీఐ మండల కార్యదర్శి కేతం వెంకట శివుడుయాదవ్ అన్నారు. కొత్తపల్లి మండల కేంద్రంలోని జగనన్న ఇళ్లను సీపీఐ బృందం శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు సరిపోక లబ్ధిదారులెవరూ ఇంటి నిర్మాణానికి ముందుకు రావడం లేదన్నారు. ప్రతి లబ్ధిదారుడికి రూ.5 లక్షలివ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్రభుత్వం ఇచ్చిన సెంటున్నర ఏమాత్రం సరిపోదని, దాన్ని 3 సెంట్లకు పెంచాలన్నారు. ఇంటి నిర్మాణానికి నిధులు రూ.5 లక్షలు పెంచాలని కోరుతూ జనవరి 17 నుంచి 30 వరకు సంతకాల సేకరణ, 30న లబ్ధిదారులతో మండల, నియోజవర్గం, జిల్లా కేంద్రంలో లబ్ధిదారులతో రౌండ్ టేబుల్ సమావేశాలు, ఫిబ్రవరి 6న కలెక్టరేట్లో వద్ద ధర్నాలు చేపట్టాలని పార్టీ పిలుపు నిచ్చిందన్నారు. కార్యక్రమంలో పాములపాడు మండలం కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి ప్రతాప్, మహిళా నాయకురాలు ముత్తు జాబి, చంద్రశేఖర్, హమాలీ యూనియన్ సభ్యులు భీమలింగం, నాగశేషులు, బాలకృష్ణ, రోశన్న, లింగమయ్య, జయరాం, బాలు, వెంకట్ లింగం, నరసింహ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

అమ్మఒడి ఇచ్చారు...అన్ని పథకాలను ముంచారు

విశాలాంధ్ర - రుద్రవరం : రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు కేవలం అమ్మఒడి ఇస్తూ రాష్ట్రంలోని అన్ని పథకాలను గంగలో ముంచుతున్నారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం మండలంలోని రామాపురం, తువ్వపల్లి గ్రామాలలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. భూమా అఖిలప్రియ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆ గ్రామాలలోని ప్రతి ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను, గోడులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే మన ప్రభుత్వంలో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆమె ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలనపై రాష్ట్ర ప్రజలు నేడు మూడు సంవత్సరాల క్రితం చేసిన తప్పును ఇంకొకసారి తిరిగి చేయమని ప్రజలు ఆవేదన చేస్తున్నారన్నారు. ఇవాళ ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు ముఖ్యంగా తాగునీటి, గ్రామాలకు వెళ్లే రహదారులపై సమస్యలు చెబుతున్నారని, ఈ సమస్యలను పరిష్కరించాలంటూ ప్రస్తుత ప్రజాప్రతినిధులకు పలుమార్లు చెప్పిన నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కేవలం రాష్ట్ర ప్రజలకు అమ్మఒడిని అందిస్తూ రాష్ట్రంలోని అనేక కార్పొరేషన్లకు చెందిన నిధులను మళ్లించుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ఎక్కడి సమస్యలను అక్కడే ఉంచుతూ పేరుకు అమ్మఒడి అందిస్తున్నా మని చెబుతూ అన్ని పథకాలను గంగలో ముంచుతున్నారన్నారు. ఈమె వెంట టిడిపి నాయకులు ఎల్వి.రంగనాయకులు, బండారు బాలరాజు, ఎడవలి శ్రీనివాసులు, చిన్నికృష్ణ, యువరాజు, భాష, రామ సుబ్బారెడ్డి, చంద్రమోహన్, గౌడ్, నారాయణ, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తిరుపతిలో జరిగే మహా సభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-డోన్ : ఆంధ్ర ప్రదేశ్ హమాలీ, ముఠా, జట్టు, కళాసీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధం 3వ రాష్ట్ర మహాసభలు జనవరి 29,30,31న తిరుపతిలో జరిగే మహా సభలను జయప్రదం చేయాలని డోన్ నక్కి రామన్న భవన్ నందు ప్రచార వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో హమాలీ అనీ, ఉత్తర భారత దేశంలో పల్లెదార్లు అని ముఖ్యంగా తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలలో హమాలీలని కోస్తాతీరంలో ముఠా కార్మికులని, గోదావరి జిల్లాల్లో జట్టు కార్మికులు అని ఉత్తరాంధ్ర ప్రాంతంలో కళాసీ కార్మికులని పిలవబడుతున్నారన్నారు.ఏ ప్రాంతంలో ఏ విధంగా పిలిచినా వారికి సరైన చట్టాలు హక్కులు లేకపోవడం దుర్మార్గమని చర్య అని వారు అన్నారు.దేశంలో వ్యవసాయ రంగం, నిర్మాణ రంగం తరువాత అతిపెద్ద రంగం హమలీ రంగం, ఇలాంటి వ్యవస్థ కలిగినరంగాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించకపోవడం దురదృష్టకరం వారి మండి పడ్డారు.రాష్ట్రవ్యాపితంగా వేలాది మంది హమాలీ, ముఠా, జట్టు, కళాసీ కార్మికులు తిరుపతి నగరానికి వేలాది గా తరలి వచ్చి ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పుల్లయ్య, అబ్బాసు, మేస్త్రులు భాస్కర్, కృష్ణ, గఫూర్, కొండయ్య, వెంకటేష్, చంద్ర, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే చంద్రబాబుకే సాధ్యం

విశాలాంధ్ర - ప్యాపిలి : రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుకే సాధ్యమవుతుందని డోన్ నియోజక వర్గం ఇన్చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి వై నాగేశ్వరరావు యాదవ్లు అన్నారు. గురువారం ఫ్యాపిలీ పట్టణ ంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఈరోజు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత మనం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి దక్కిందని వారన్నారు.పేద ప్రజలకు నిత్యవసర సరుకులు, విద్యుత్ చార్జీలు పెంచి సామాన్య మానవుని జీవితాలు ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. వైసిపి పార్టీ అధికారంలోకి రాకముందు డీజిల్, పెట్రోల్, ధరలు వెంటనే తగ్గిస్తామని అధికారంలోకి వచ్చి దాదాపు మూడున్నర సంవత్సరం పూర్తయిన ఇప్పటివరకు తగ్గించ లేదని చెప్పడమే తప్ప ఆచరణలో లేదని వారు విమర్శించారు.టిడిపి నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, గొల్ల రామ్మోహన్, చిన్న సుంకయ్య, గండికోట పెద్ద రామాంజనేయులు, నాగేంద్ర, గండికోట సుబ్బయ్య, కాజపీర, చల్లా ఆంజనేయులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోండి

విశాలాంధ్ర - కొలిమి గుండ్ల : ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు త్వరితగతిన తమ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని హౌసింగ్ నంద్యాల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాధవరావు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు కూడా మొదటి విడత గృహ నిర్మాణాలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం ఆయన నిర్వహించారు. అనంతరం అధికారులతో కలిసి ఇటిక్యాల గ్రామ పరిధిలో కొలిమిగుండ్ల ,చింతలాయిపల్లి హౌసింగ్ లేఅవుట్లలో గృహ నిర్మాణాలు, మౌలిక అభివృద్ధి పనులనూ ఆయన పరిశీలించారు. మాధవరావు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను ప్రభుత్వం నెరవేరుస్తున్నదని తెలిపారు. గృహ నిర్మాణాలకు సంబంధించి బిల్లులను ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు చెల్లిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గృహ నిర్మాణాలను తీసుకున్నదని, ఇళ్ల పట్టాలు పొందిన వారందరూ నిర్మాణాలు త్వరితగతిన చేపట్టి పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. వీరి వెంట ఎంపీడీవో సుబ్బరాజు, తాసిల్దార్ ధోని ఆల్ఫ్రేడ్ ,హౌసింగ్ ఏఈ మద్దిలేటి, ఈ ఓ ఆర్ డి తాహెర్ హుస్సేన్, విద్యుత్ శాఖ ఏఈ పకీరయ్య ,సర్పంచ్ శివరాముడు ,నాయకులు పేరం సత్యనారాయణ రెడ్డి ఉన్నారు.

మానవత్వం చాటుకున్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర- నందికొట్కూరు : నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో అర్జునవాడలో వెంకటయ్య అనే వైకాపా కార్యకర్త అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న శాప్ ఛైర్మన్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన ఆదేశాల మేరకు స్థానిక గ్రామ వైకాపా నాయకులు శనివారం రవీంద్ర నాయుడు, శేఖర్ నాయుడు, పాపన్నలు రూ 5000 ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అల్లూరు గ్రామంలో పేదవారి కుటుంబంలో ఎవరైనా మరణించినప్పుడు తన వంతుగా ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు.

మద్దిలేటయ్య ఆదాయం రూ.2.72 లక్షలు

విశాలాంధ్ర -బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని ఆర్.ఎస్.రంగాపురం గ్రామ శివారులో వెలసిన వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహస్వామి దేవస్థానమునకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చిస్వామి,అమ్మవార్లను దర్శించుకున్నారు. తద్వారా సేవా టికెట్లు, లడ్డు ప్రసాదము, కేశఖండనం టికెట్లు, రూము బాడుగలు మొదలగు వాటి ద్వారా రూ.2,72,200/-లు దేవస్థానమునకు ఆదాయం సమకూరిందని,శ్రీ స్వామివారి దర్శనార్థం దేవస్థానమునకు వచ్చు భక్తులు తప్పని సరిగా మాస్కులు ధరించి రావాలని కోవిడ్ 19సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామనిఆలయఈవోపాండురంగారెడ్డి,చైర్మన్సీతారామచంద్రుడుతెలిపారు.

కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : గోకులం షెడ్డును కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ ఇన్చార్జి ఎల్ స్వాములు ,సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు టిడిపి నాయకులు సుధాకర్ ,బాబు ప్రభుత్వ అధికారులును డిమాండ్ చేశారు.శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం లో రైతులు ఉమ్మడి పశు పోషణ చేసుకోవాలనే ఉద్దేశంతో జూపాడుబంగ్లా గ్రామం లో ఉన్న సర్వేనెంబర్ 711 లో 25 సెంట్లు భూమిని కేటాయించడం జరిగిందని వారన్నారు. ఆ స్థలంలో సిమెంట్ పోల్స్ తో నిర్మాణం కూడా జరిగినది. కానీ ఆ స్థలాన్ని వైసీపీ నాయకులు ప్రభుత్వ ప్రజా ప్రతినిధి అండదండలతో ఆ భూమిని అన్యాక్రాంతం చేస్తున్న కూడా గ్రామ పంచాయతీ అధికారులు గానీ, రెవెన్యూ అధికారులు కానీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు అన్నారు. మండల కేంద్రంలో ఉన్న ఒక వైసీపీ నాయకుడు భూములు, స్థలాలు కబ్జా చేస్తున్నాడని తెలిసి కూడా ప్రభుత్వ అధికారులు అతనికి వత్తాసు పలుకుతున్నారంటే అతని నుంచి అధికారులు కూడా ముడుపులు ముట్టుతున్నాయని వారు అన్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు ను సస్పెండ్ చేసి భూ కబ్జా చేస్తున్న వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు

తీసుకోవాలని, భూవివాదాలపై ఒక ప్రత్యేక అధికారిని నియమించి సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారి పై కఠిన మైన చర్యలు తీసుకోవాలని , చర్యలు తీసుకొని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.ఇలాగేవదిలేస్తే మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భవనాలను అన్ని ధ్వంసం చేసి వాడిని కూడా ఆక్రమించుకుంటా రని వారన్నారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకోలేని లేనిపక్షంలో పక్షంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

పప్పు శనగ పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రమైన కొలిమిగుండ్ల సమీపంలో రైతులు రబీలో సాగుచేసిన పప్పు శనగ పంట దిగుబడి పై పంట కోతప్రయోగాలను గణాంక,వ్యవసాయ అధికారులు సంయుక్తంగా శనివారం నిర్వహించారు. డిప్యూటీ ఘనంగా అధికారి ప్రసాద్ రెడ్డి, మండల గనంక అధికారి రామిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో వేరు వేరు రైతుల పొలాలలో రెండు పంట కోత ప్రయోగాలను నిర్వహించారు. సర్వేనెంబర్ 391ఏ తలారి రమణయ్య శనగలోమొదటి కోత ప్రయోగం నిర్వహించగా2.850కె.జి ఫల సాయం రాగా, రెండవ ప్రయోగం సర్వేనెంబర్ 145-1కృష్ణవేణి పొలంలో నిర్వహిం చగా1.640కె.జి దిగుబడి వచ్చింది. వీరి వెంట వీఏఏ సుబ్రమణ్యం, సిబ్బంది ఉన్నారు.

ప్రమాదాలపై డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : రహదారుల ప్రమాదాలపై డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలని సీఐ ప్రియతమ్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక రోటరీ క్లబ్ కార్యాలయం నందు సీఐ ప్రియతమ్ రెడ్డి అధ్యక్షతన రహదారుల వారోత్సవాల కార్యక్రమం జరిగింది.ఈ ఆయన మాట్లాడుతూ రహదారులపై డ్రైవర్లు అనునిత్యం రహదారి నియమాలను పాటించాలని,వాహన చోదక సమయంలో వేగ నియంత్రణపై ఎప్పటికప్పుడు అప్రమత్తత అవసరం అని,చోదక సమయంలో చేసే చిన్న పొరపాటు వలన నమ్ముకున్న కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని,వాహనాన్ని ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి గమ్య స్థానం లో మాత్రమే చేర్చాలిగాని, తొందరపాటు,అజాగ్రత్తతో కాదని,చోదన సమయంలో మద్యం సేవించి నడపడం వంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డోన్ ఆర్టీవో క్రాంతి కుమార్, లారీ,ట్రాక్టర్,ఆటో డ్రైవర్లు,తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారుల దాడులు

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణ వ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లు పై విజిలెన్స్ అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఏ ఎస్ డబ్ల్యు ఓ, విజిలెన్స్ సీఐ కేశవరెడ్డి, నాగరాజు యాదవ్, ఎస్సై జయన్న, హనుమంతు ఆధ్వ ర్యంలో ఉదయం నుంచి రాత్రి సమయం వరకు పలు రైస్ మిల్లుల పై దాడులు నిర్వహించారు. ఆంజనేయ స్వామి టెంపుల్ సమీపంలోని రైస్ మిల్ నందు ప్రమాణాలు సరిగ్గా లేకపోవడంతో ఫైన్ విధించినట్లు తెలిపారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని చాగలమర్రి మండల కేంద్రంలో ఈనెల 24వ తేదీన జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ దానం తెలిపారు.. శనివారం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ మరియు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి, సిడాప్ సంయుక్తంగా జాబ్ మేళాను నిర్వహిస్తు న్నరన్నారు.. ఈనెల24వ తేదీన చాగలమర్రిలోని వెలుగు కార్యాలయం నందు జాబ్ మేళాను నిర్వహిస్తున్నా మన్నారు. బిటెక్,ఐటిఐ,పాలిటెక్నిక్ పూర్తి చేసిన యువతీ, యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉన్నతి పథకం ద్వారా ఉద్యోగాలు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : జాతీయ ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని దినాలు పూర్తి చేసుకున్న వారికి నైపుణ్యం శిక్షణ ఇచ్చి ఉన్నతి పథకం ద్వారా ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఏపీఓ రవి ప్రకాష్లు అన్నారు. శనివారం మండలంలోని బోడెమ్మనూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు. పనికి వచ్చే వారందికి పనులు కల్పిస్తామని, జాబ్ కార్డు కలిగిన వారందరూ ఉపాధి పనికి రావాలని కోరారు. కూలీలు ఈ శ్రమ పోర్టల్లో నమోదు చేసుకోవడం ద్వారా ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈసీ, టిఏలు పాల్గొన్నారు.

మిస్సెస్ సౌత్ ఇండియాగా చాగలమర్రి మహిళ

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణానికి చెందిన థామస్ ఆనంద్, నీరజ దంపతులకు ఇద్దరు కుమార్తెలు మొదటి కుమార్తె ఎస్.చరిత సుమాలినికి 9ఏళ్ల క్రితం కెమికల్ ఇంజినీర్గా విధులు నిర్వహిస్తున్న మధుబాబుకు ఇచ్చి వివాహం చేశారు. వీరు ప్రస్తుతం ఢిల్లీలో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు సంతానం. పెళ్లైందని ఇంట్లోనే వంటగదికే పరిమితం కాకుండా తనకున్న ఫ్యాషన్ డిజైనింగ్, ఫాషన్ షోకు దరఖాస్తు చేసుకుంది. ఫరెవర్ స్టార్ ఇండియా సంస్థ జైపూర్లో నిర్వహించిన మిస్సెస్ సౌత్ ఇండియా పోటీల్లో డిసెంబరు నెలలో పాల్గొన్నారు. పెళ్లైన మహిళలకు నిర్వహించే మిస్టెస్ ఇండియా పోటీల్లో గెలుపొందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన ఎస్. చరిత సుమాలిని మిస్సెస్ ఇండియాగా డిసెంబరు 19న మొదటి స్థానంలో నిలిచి అవార్డును సాధించారు. తన భర్త మధుబాబు సహకారంతోనే ఇదంతా సాధించ గలిగానని సుమాలిని 'విశాలాంధ్ర' తో తెలిపారు.

జగనన్న ఇంటి స్థలాలు చూపాలి

విశాలాంధ్ర - నంద్యాల : జగనన్న ఇంటి స్థలాలు చూపాలని సీపీఐ నాయకులు అధికారులను కోరారు. నంద్యాల పట్టణం సలీంనగర్లో సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి జగనన్న కాలనీ లబ్ధిదారులతో సీపీఐ నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 6న కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వ హించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ధర్నాలో పాల్గొన్నా నాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, సలీంనగర్ శాఖ కార్యదర్శి, సహాయ కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, సుబ్బరాయుడు, కలాంభాషలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నంద్యాల : జగనన్న లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు

సీపీఐ అండగా ఉంటుందని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. గోస్పాడు మండలం పసురుపాడు గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన జగనన్న ఇంటి స్థలాల వద్ద లబ్ధిదా రులతో సంతకాల సేకరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్, సహాయ కార్యదర్శి జిలానిభాష పాల్గొని మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఇచ్చే లక్షా 80 వేల రూపాయలు ఏమాత్రం సరిపోవని, పెరిగిన ఇంటి నిర్మాణ సామాగ్రి ధరల కనుగుణంగా కనీసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాల న్నారు. ఫిబ్రవరి 6న నంద్యాల కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్మిస్తున్నామని, గోస్పాడు మండలంలోని జగనన్న ఇంటి లబ్ధిదారులందరూ తరలిరావాలని కోరారు. పసరుపాడు గ్రామంలోని జగనన్న ఇండ్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉత్సవ పల్లకికి ఎమ్మెల్యే పూజలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : లక్ష్మీ నరసింహ స్వామి పారువేట ఉత్సవాలలో భాగంగా కోట కందు కూరు గ్రామంలో ఉన్న ఉత్సవ పల్లకి కి ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పల్లకిలో ఉన్న జ్వాలా నరసింహ స్వామి, ప్రహ్లాద వరద స్వాములను దర్శించుకుని పూజలు నిర్వహించారు. కాగా ఉత్సవ పల్లకి గ్రామంలో ఉండడంతో తిరునాల వాతావరణం నేలకోంది. ఎమ్మెల్యే వెంట మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, వైకాపా నాయకులు రాజగోపాల్ రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ప్రిలిమినరీ వ్రాతపరీక్షకు పటిష్ట బందోబస్తు

విశాలాంధ్ర - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ జరగబోయే కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు నంద్యాల జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి తెలిపారు. శనివారం ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడుతూ పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. బందోబస్తుకు వచ్చిన సిబ్బంది మీకు కేటాయించిన పరీక్ష కేంద్రాల వద్ద అప్రమతంగా ఉండాలని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి బ్రీఫింగ్ చేశారు.దాదాపు 387 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసుకునేవిధంగా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో ఫ్లయింగ్ స్క్వాడ్ లు పర్యవేక్షించనున్నట్లు, పరీక్ష 22న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు ఉంటుందన్నారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రానికి

ఉదయం 9గంటల నుండే హాలులోకి అనుమతిస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ రమణ, నంద్యాల టౌన్ డిఎస్పీ మహేశ్వర్ రెడ్డి, బందోబస్తు వచ్చిన డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I SHAIK HASEENA BEGUM (old name) W/o SHAIK SHAMSHEER, H. No.3-502-A, Anjuman veedhi, Nandyal - 518501, Nandyal Dist. A. P. hereby state that I have changed my name SHAIK HASEENA BEGUM (old name) TO SHAIK HASEENA (new name) and known as SHAIK HASEENA

CHANGE OF NAME

I SHAIK MOHAMMED ATHIF HUSSAIN (old name) S/o SHAIK ANSAR HUSSAIN, H. No. 25-419-2D1, Saleem Nagar, Nandyal-518501, Nandyal Dist. A. P. hereby state that I have changed my name SHAIK MOHAMMED ATHIF HUSSAIN (old name) TO SHAIK MOHAMAD ATHIF HUSSAIN (new name) and known as SHAIK MOHAMAD ATHIF HUSSAIN

సందీప్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని చెందిన కాపు సామాజిక నేత ముడీమేల నాగరాజు కుమారుడు ముడీమేల సందీప్ కుమార్ ఈనెల 3న రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లో చికిత్స పొంది స్వగృహానికి చేరుకోవడంతో మాజీ ఎంపి గంగుల ప్రతాప్ రెడ్డి శనివారం పరామర్శించారు. శిరివెళ్ళ నుండి నంద్యాల కళాశాలకు ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా గోవిందపల్లె సమీపంలో కారు కు దారి ఇవ్వబోయి పక్కనే ఉల్లిగడ్డల లోడుతో నిలిచి వున్నా ఆటోను ఢీ కొనడంతో రోడ్డు ప్రమాదం సంభవించిందని ఈ ప్రమాదంలో ముడీమేల సందీప్ గాయపడటంతో పలువురు రాజకీయా ప్రముఖులు,వ్యాపారులు ప్రమర్దించారు.కాపు సామాజిక నేత ముడీమేల నాగరాజు, 3వ వార్డ్ మెంబర్ ఇట్టెం హరి, శిరవెళ్ళ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ బసాపురం ఇంతియాజ్, నాయకులుదాదిరెడ్డి తిమ్మరాయుడు, కమ్మ సుబ్బా రాయుడు, ముళ్ళ అన్వర్ బాషా, పెసరవాయి రఫీ, నాగన్న, ప్రతాప్, అబు బక్కార్, ఉన్నారు.

వైభవంగా పంచాక్షరి జపయజ్ఞ మహోత్సవం

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లె మండలం ఎర్రమల కొండల్లో స్వయంభూగా వెలసిన ప్రముఖశైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలోశనివారం యాగంటి తీర్థయాత్ర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పాణి రుద్రయాగ సహిత ప్రయుత పంచాక్షరి జపయజ్ఞ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లాకు చెందిన శ్రీజ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ జపయజ్ఞ మహోత్సవంలో పాణ్యం ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్, కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నరు. దేవస్థానం ఈవో చంద్ర శేఖర్ రెడ్డి, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ దోనపాటి యాగంటిరెడ్డి, శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి దస్తగిరిరెడ్డి, ట్రెజరర్ రామారెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 22, జనవరి 2023

తెరుచుకోని రైతు భరోసా కేంద్రాలు

విశాలాంధ్ర - హొళగుంద : రైతు భరోసా కేంద్రం- 3, రైతు భరోసా కేంద్రం - 4,తెరుచుకోకపోవడంతో రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా సచివాలయం వ్యవస్థ ద్వారా పరిపాలన అందించడానికి శాయ శక్తుల కృషి చేస్తున్నప్పటికీ రైతు భరోసా కేంద్రాలు తెరుచుకోకపోవడంతో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని రైతన్నలు ప్రజలు అధికారులను ప్రశ్నించారు. రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు అన్ని విధాల పనులు కల్పించడానికి ఏర్పాటు చేసిన సిబ్బంది పత్తా లేకుండా పోయారని ప్రజలు ఆరోపించారు. రైతు భరోసా కేంద్రం అందుబాటులో ఉన్న సిబ్బంది మాత్రం గైరాజురయ్యారని ప్రజలు వాపోయారు. కేంద్రంలో వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉంటే సమస్యలు చెప్పడానికి అనుకూలంగా ఉంటుందని కేంద్రమే తెరవకపోతే ఎలా అని ప్రజలు వాపోయారు. 80 లక్షల రూపాయలతో రెండు ఆర్బీకే కేంద్రాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అట్టహాసంగా ప్రారంభించిన సిబ్బంది మాత్రం అందుబాటులో లేకపోవడం విచిత్రంగా ఉన్నదని ప్రజలు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని రైతు భరోసా కేంద్రాలు తెరిచేలా చూడాలని అలాగే సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. మండల వ్యవసాయ అధికారి నరేందర్ ను వివరణ కోరగా సిబ్బంది అందుబాటులో ఉన్నారని పొలాలకు వెళ్లి సాయిల్ టెస్ట్ చేశామని అన్నారు. ఆర్ వి కె కేంద్రాలకు అటెండర్లు లేకపోవడం వల్ల సమస్య ఏర్పడిందని వ్యవసాయ సిబ్బంది సాయంత్రం మూడు గంటలకు గ్రామ సచివాలయాలకు హాజరవుతారని అన్నారు.

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఎస్సీఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం 2013ను శాశ్వతంగా అమలు చేయాలని డిహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి సీ.మహేష్ డిమాండ్ చేశారు. శనివారం దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా ఉపాధ్యక్షులు బీసన్న అధ్యక్షత ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి సి.మహేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ 2013ని డిహెచ్‌పిఎస్ చొరవతో కలిసి వచ్చిన దళిత, గిరిజన, ప్రజా సంఘాల, మేధావులను కలుపుకొని నిర్వహించిన పోరాట ఫలితంగా ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ఏర్పడటం జరిగిందని ఆయన అన్నారు. చట్టంలోని చాప్టర్ నెంబర్ 4లో ఈ చట్టం రాబోవు 10సంవత్సరాల కాలపరిమితికి అన్నట్లు నిర్ధారించారన్నారు. దీంతో చట్టం 2023 జనవరి 23 నాటికి ముగుస్తుందని ఆయన అన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం వచ్చినప్పటి నుండి ఇప్పటిదాకా పరిశీలన చేస్తే కేటాయించిన నిధులలో కేవలం 54.5శాతం ఖర్చు చేశారని ఆయన అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్, హెూటల్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి అంజి,డిహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు కుమార్, ఇన్సఫ్ కమిటీ జిల్లా నాయకులు అన్వర్,ఖాజా హుస్సేన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్, హెూటల్ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు పురుషోత్తం, రంగనాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : శంకరాస్ డిగ్రీ కళాశాల నందు కళాశాల డైరెక్టర్ డాక్టర్ బి హరికిషన్ అధ్యక్షతన ఘనంగా ప్రెషర్స్ డే సెలబ్రేషన్స్ నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ బి తిమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయి చేరుకోవాలని,తమ తల్లిదండ్రుల ఆశలు తమ ఆశయాలు నెరవేర్చుకోవాలన్నారు. క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా మెలగాలని తెలియజేశారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు,అకాడమిక్ అడ్వైజర్ వసంత కుమారి, కళాశాలవిద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ బాలికా వారోత్సవాలు

విశాలాంధ్ర - గూడూరు : పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పిడి కేఎల్ ఆర్కే కుమారి ఆధ్వర్యంలో జాతీయ బాలిక వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం పట్టణంలోని ఒకటవ అంగన్వాడి సెంటర్ ను సందర్శించి చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందిస్తున్నారా లేదా అని అంగన్వాడీ టీచర్ కళావతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేజీబీవీ పాఠశాలల సందర్శించి జాతీయ బాలిక వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర బాలికలకు అనిమీయ, వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య ఆహారం గురించి వివరించి వారికి క్విజ్జను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. సిడిపిఓ వరలక్ష్మి దేవమ్మ,సిబ్బంది విజయలక్ష్మి, సుజాత, మల్లేశ్వరమ్మ,జరీనా భాను,రాజమ్మ, పద్మావతమ్మ,అంగన్వాడి ఉపాధ్యాయులు సుహాసిని,కళావతి,ప్రేమ లలిత, మద్దమ్మ,సుజాత,పద్మ,మాణిక్యమ్మ ,సుబ్బమ్మలు పాల్గొన్నారు.

వ్యవసాయ పనిముట్లు పంపిణీ

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని ముద్దటమాగి బ్రీర లింగేశ్వర రైతు సంఘానికి 15లక్షల రూపాయల వ్యవసాయ పనిముట్లను శనివారం

విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ మహేష్ పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎస్సి ద్వారా రైతులకు వ్యవసాయ పనిముట్లు ట్రాక్టర్లు పంపిణీ చేశామని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు .మార్లమడకి రైతు భరోసా కేంద్రం పరిధిలోని ముద్దటమాలి గ్రామానికి చెందిన బీర లింగేశ్వర రైతు సంఘానికి పనిముట్లు మంజూరయ్యాయన్నారు. సబ్సిడీ ద్వారా అందించే పనిముట్ల వల్ల రైతులకు ఎలాంటి ఆర్థిక భారం పడదని వ్యవసాయ పనులకు ఎంతో అనుకూలవ వుతుందని అన్నారు. టిల్లర్ లెవెల్ బ్లేడ్ కల్టివేటర్ సామాన్లను రైతుకు అందించారు. బీర లింగేశ్వర రైతు సంఘం కోఆర్డినేటర్ గాదలింగ, రైతు వీరేశ రమేష్ కేడీసీసీ బ్యాంకు సూపర్వైజర్ ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

దేవాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - వెల్దుర్తి : స్థానిక జర్నలిస్టు కాలనీలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వెల్దుర్తి ఈఓఆర్డి నరసింహులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయంలో చేపడుతున్న నిత్యా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. అన్నదానానికి తమ వంతు సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ శర్మ ఆయనకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు సుదర్శన్ రెడ్డి, శ్రీధర్ శర్మ,గోపీనాథ్ నాయుడు, చిరంజీవి, మధు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు పరామర్శ

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఆస్పరి మండలంలోని ముత్తుకూరు గ్రామనికి చెందిన పొలం రాస్తా తగాదాలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ లో గాయపడి ఆదోని ఏరియా ఆసుపత్రిలో పొందుతున్న సీపీఐ కార్యకర్తలను శనివారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విరుపాక్షి, ఆదోని సీపీఐ పట్టణ, మండల కార్యదర్శిలు ఎస్. సుదర్శన్, బసాపురం గోపాల్ పరామర్శిం చారు. వారు మాట్లాడుతూ పొలాల విషయంలో ఏవైనా తగదాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలి తప్ప ఇలా దాడులు చేసుకోవడం సరైనది కాదన్నారు.వైసిపికి చెందిన గరిక ఈరన్న,గరిక లక్ష్మన్న,గరక అశోక,గరక వీరప్పలు పొలం రస్త తగాదాలో సీపీఐ నాయకు లైన హనుమంతు, వెంకటేష్,లలితమ్మలపై దాడి చేసి గాయపరచడం దారు ణం అన్నారు. వైసీపీ అనుచరులు పథకంప్రకారం సీపీఐ నాయకు లపై దాడి చేయడంతో హనుమంతు, వెంకటేశు,లలిత మ్మలు తీవ్రంగా గాయ పడ్డారని ఆరోపించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించా లని డాక్టర్లతో మాట్లాడినట్లు వారు తెలిపారు. సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి విజయ్,ఈరన్న,రాజశేఖర్, సురేంద్రబాబులు ఉన్నారు.

అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధం

విశాలాంధ్ర- పెద్దకడబూరు : మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో కురువ బజారి గుడిసెకు శనివారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మంటల్లో దగ్ధమయింది. కుటుంబ సభ్యులు గుడిసె తాళాలు వేసి పొలం పనులకు వెళ్లారు. అయితే గుడిసెలో నుండి పొగ మంటలు రావడంతో చుట్టు ప్రక్కల వారు అప్రమత్తమై మంటలు ఆర్పివేశారు. ఇంతలోనే మంటల్లో గుడిసెలో ఉన్న పది క్వింటాళ్ల పత్తి, నాలుగు తులాల బంగారం, 70 తులాల వెండి, 50 వేల నగదు, నాలుగు లక్షల రూపాయల ప్రాంస్వరి నోట్లు, కొత్త ఇంటి ఓపెనింగ్ కోసం తెచ్చుకొన్న రూ. 30 వేలు విలువ చేసే నూతన దుస్తులు మంటల్లో కాలిపోయాయి. సమాచారం తెలుసుకొన్న కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కురువ బజారి కుటుంబం కట్టు బట్టలతో వీధిన పడింది. గుడిసెకు షాట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించి ఉండవచ్చునని భావిస్తున్నారు. రెవిన్యూ అధికారులు అగ్ని ప్రమాదంపై స్పందించి కట్టు బట్టలతో వీధిన పడ్డ కురువ బజారి కుటుంబాన్ని ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

వన్‌వే ఎవరి కోసం ?

- వైద్యం కోసం వచ్చే పేదలకు ఇబ్బందులు
- అధికారులు పేదలకు అండగా నిలవండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగరంలో అధికారులు ఏర్పాటు చేసిన వన్‌వే రాష్ట్ర ప్రభుత్వ రవాణా సంస్థకు చెందిన బస్సులు వచ్చే సమయంలో బైపాస్ నుండి మళ్లించడం ఎవరి కోసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నగర ప్రజలతో పాటు, జిల్లా ప్రజలు మాత్రం రాజ్‌విహార్ సెంటర్‌లో ఉన్న పాత ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రభుత్వం, అధికారులు లీజు పేరుతో ఇప్పటికే ఇచ్చి వేశారని, ప్రజల నుండి ఎటువంటి వ్యతిరేఖత రాకుండా పక్కదారి పట్టించేందుకు బస్సులను బైపాస్ నుండి మళ్లిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఇది నిజమా కాదా అన్ని విషయం అధికారులకు, ప్రభుత్వంకు తెలుసు. ట్రాక్ ఇబ్బందుల వలననే బస్సులు బైపాస్‌కు మళ్లించామని అధికారులు చెపితే జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు వందలాది మంది ఆనారోగ్యంతో అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స కోసం నగరంకు వస్తుంటారు. ట్రాఫిక్ మళ్లించడం వలన నంద్యాల, ఆత్మకూరు, శ్రీశైలం, విజయవాడ, గుంటూరు, ఆళ్ళగడ్డ ,బనగానపల్లె, నందికొట్కూరు ప్రాంతాలకు వెళ్ళే వారు తప్పని సరిగా ఆర్టీసీ బస్టాండ్‌కు లేదా సీ.క్యాంప్ సెంటర్‌కు చేరుకోవలసిందే. బెంగుళూరు, అనంతపురం, గుత్తి, డోన్, ప్యాపిలి, వెల్దుర్తి ప్రాంతాలకు వెళ్ళాల్సిన వారు తప్పని సరిగా కొత్తబస్టాండ్ లేదా గుత్తి పెట్రోల్ బంకు వద్దకు చేరుకోవాల్సి ఉంది. దీంతో ప్రజలు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అవస్తలు పడుతున్నారు. రోగి తనతో పాటు ఒకరు లేక ఇద్దలు వ్యక్తులు కలసి వైద్యశాలకు వస్తుంటారు. వీరందరూ ఆటోలో బస్టాండ్ లేదా, సీ క్యాంప్, లేదా గుత్తిపెట్రోల్ బంక్‌కు చేరుకోవాలంటే ఆటో చార్జి తడిసి మోపెడు అవుతుంది. ముందే పేద ప్రజలు వైద్యం కోసం వేల రూపాయలు ఖర్చు చేసి అదనంగా ఆటో చార్జిలు బాగంగా మారే పరిస్థితి ఏర్పడింది. ఆర్టీసి నష్టాల్లో ఉందని ఒక వైపు చెపుతుంటే నంద్యాల, నందికొట్కూరు రూట్‌లో నడిచే బస్సులు బైపాస్ పోవడం వలన వారికి ప్రతి ట్రిప్పుకు 5 కిలోమీటర్లు అదనపు భారంగా మారింది. ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వన్‌వే పెడితే వందల మందిని ఇబ్బంది కలిగించే వన్‌వే అవసరమా అనే ప్రశ్న ఉత్పన్న మౌతుంది. ఒక వైపు ట్రాఫిక్ ఇబ్బందులకు గట్టెక్కిస్తూనే ప్రయాణికులకు అసౌకర్యం కలిగించకుండా చూడాల్సిన అవసరం ఉన్నతాధికారులపై ఉంది.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు : 29వ తేదిన పత్తికొండలో జరుగు అరసం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అరసం జిల్లా ఉపాధ్య క్షులు ముర్తుజా,కార్యదర్శులు జహీర్‌అహ్మద్, మురళీలు కోరారు. శని వారం సీఆర్ భవన్‌లో వారు పాత్రికేయుల సమావేశం నిర్వహి ంచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 80సంవత్సరాల సాహితీ ప్రస్థానంలో పోరాటాలే స్ఫూర్తిగా పోరాటాలకు స్ఫూర్తిగా అనే నినాదంలో లక్ష్యంతో లౌకిక ప్రజాస్వామ్య ప్రగతిశీల భావాజలంతో అరసం పనిచేస్తుందన్నారు. కర్నూలు జిల్లాలో 10 సంవత్సరాల నుండి అనేక సాహిత్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సామాజిక చైతన్యానికి పాటుపడుతూ, విద్యార్థి,యువజనులనుసాహిత్యం పట్ల ఆకర్షితులను చేస్తూ సాగుతుందన్నారు, ఈనెల 29వ తేదిన పత్తికొ ండలోని శాంతి ట్యాలెంట్ స్కూల్‌లో జరుగు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు.

స్టేషన్‌కు చేరిన రోడ్డు పంచాయతీ

విశాలాంధ్ర - దేవనకొండ : రూ.1 కోటి 25లక్షలతో రోడ్డు వేస్తే తమకు తెలియకుండా బండపల్లి టీడీపి నాయకులు ప్రారంభించడం జరిగిందని వారిపై చర్యలు తీసుకోవాలని చెల్లెల చెలిమల ఎమ్పీటీసీ సభ్యులు స్థానిక పోలీసు స్టేషన్లో ఎస్సై భూపాలుడుకి ఫిర్యాదు చేయడం జరిగింది.మంత్రి నిధులతో రోడ్డు పనులు పూర్తి చేసి వారం కాకముందే టీడీపి నాయకులు చట్టవిరుద్ధంగా ఇలా చేయడం తగదని వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకులు వెంకట్రాముడు,వెలమాకురు రామ చంద్రలు అన్నారు.మండలపరిధిలోని బండపల్లి గ్రామానికి జెడ్పీటీసీ సభ్యులు రామకృష్ణ, మండల కన్వీనర్ మల్లికార్జున, ఎమ్పీపి భర్త లుముంబాలు వెళ్ళి స్థానిక పాఠశాల ఆరవణంలో రోడ్డు తమ ప్రభుత్వంలోనే నిర్మించామని,టీడీపి నాయకులు తమకు తెలియకుండా ప్రారంభించడం తగదని ప్రజలకు తెలియజేశారు.

కమ్యూనిస్టు రాజకీయవేత్త కామ్రేడ్ లెనిన్

విశాలాంధ్ర - పత్తికొండ : కమ్యూనిస్టు రాజకీయవేత్త కామ్రేడ్ లెనిన్ అని ఉమ్మడి కర్నూలు జిల్లా సీపీఐ మాజీ జిల్లా కార్య దర్శి పి.భీమ లింగప్ప, సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ లు అన్నారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో లెనిన్ 99వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ తన వయోజన జీవితాన్ని రష్యాలో విప్లవాత్మక కమ్యూనిస్టు కార్యకలాపాల కోసం నాయకత్వం వహించడం జరిగిం దని, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష, కార్యదర్శిలు కారన్న, పెద్ద ఈరన్న, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య,రంగన్న, నాయకులు పెద్ద ముని, మాదన్న, నరసింహులు, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : ప్రపంచ గమనానికి కామ్రేడ్ వి.ఐ లెనిన్ మార్గదర్శకంగా నిలిచాడని సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి నరసరావు,పట్టణ కార్యదర్శినెట్టేకల్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం లెనిన్ 99వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక సీపీఐ కార్యాలయం నందు ఆయన

చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించడం జరిగింది.సీపీఐ ప్రజా సంఘాల నాయకులు.సుల్తాన్,రామంజి,రవి.భాస్కర్, వీరస్వామి, రామాంజనేయులు, మధు,, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకూరులో ఇరువర్గాల ఘర్షణ

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోనే ముత్తుకూరు గ్రామంలో గురువారం రాత్రి జరిగిన పొలం రాస్తా ఘర్షణలో ఇరువర్గాలకు చెందిన 13 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు. శనివారం ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. గరక ఈరన్న, గరక హనుమంతు ఇద్దరు కూడా దాయాదులన్నారు. ఇరువురి పొలాలు ప్రక్కపక్కనే ఉన్నాయని, అయితే పొలం రస్తా విషయంలో రెండు కుటుంబాలకు చెందిన వ్యక్తులు మధ్య ఘర్షణ జరగడంతో అందరికీ కూడా రక్తపు గాయాలు అయ్యాయన్నారు. ఇరు వర్గాలకు చెందిన వ్యక్తులు ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. గరక ఈరన్న వర్గంలో ఏడు మందిపై, గరక హనుమంతు వర్గంలో ఆరు మందుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లబ్ధిదారులకు ఇసుక, స్టీల్,సిమెంట్ ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలి

విశాలాంధ్ర - కర్నూలు : జగనన్న లబ్ధిదారులకు ఇసుక, స్టీల్, సిమెంట్‌ను ప్రభుత్వం ఉచి తం అందచేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం రెండవ రోజు సిపిఐ పార్టీ పోరుబాట కార్యక్రమం 19వ వార్డు లోని పూల సుబ్బయ్య నగర్ ఎంజి నగర్ గిరిప్రసాద్ నగర్ కాలనీలలో లబ్ధిదారులతో సంతకాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్ , కే జగన్నాథం పాల్గొన్నారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు పేదోడి ఇంటికల నెరవేరుస్తామని మేము అధికారంలోకి వస్తే పేదోడికి ఇండ్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీని నేడు తుంగలో తొ క్కారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరం అవుతున్నప్పటికీ ఇప్పటివరకు కర్నూలు నగరంలో దాదాపుగా 40 వేల మంది లబ్ధిదారులు ఉంటే కనీసం పునాదులు తీసినటువంటి దాఖలాలు కూడా లేవన్నారు. ఇంటిని నిర్మించకపోగా నిర్మాణానికి ప్రభుత్వం ఇ చ్చే డబ్బులు సరిపోవని ఐదు లక్షలు కావాలని చెప్పే విధంగా కమ్యూనిస్టులు ఉద్యమాలు చేస్తుంటే జీవో నెంబర్ ఒకటి లాంటి తీసుకొచ్చి ప్రజాసంఘాల ఫ కమ్యూనిస్టుల గొంతునొక్కెందుకు ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. 2024లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా లబ్ధిదారులను చైతన్యవంతం చేసి ఈ రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటాలకు సిద్ధం కావాలని లబ్ధిదారులకు వారు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శులు డి శ్రీనివాసరావు, సి మహేష్ ,నగర కార్యవర్గ సభ్యులు కాజా హుస్సేన్, అన్వర్, బిసన్న ,చంద్రశేఖర్ ,కుమార్,బాబయ్య,మల్లి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - వెల్దుర్తి : జగనన్న ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి లబ్ధిదారుని అప్పుల పాలు చేస్తే సహించేదే లేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె. జగన్నాథం మండల కార్యదర్శి టి. కృష్ణ అన్నారు. శనివారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ జగనన్న ఇంటి నిర్మాణానికి లక్ష 80000 ఏమాత్రం సరిపోవని ఒక ఇంటికి ఐదు లక్షలు పెంచాలని ఇసుక, స్టీల్ సిమెంటు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెల్దుర్తి పట్టణంలోని ఉన్న జగనన్న లబ్ధిదారులు కలుసుకొని సంతకాల సేకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి గిరి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు. మాధవ కృష్ణ. మండల సహాయ కార్యదర్శి డి రాజు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ,ఏఐటియుసి అధ్యక్షుడు మాధవస్వామి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగ మద్దయ్య ,రామాంజనేయులు, అనీల్, నాయకులు ఎల్లప్ప,రామాంజనేయులు ,చిలిపి, కృష్ణ,ప్రజా సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : రాష్ట్రంలో జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లకు 1,80,000 ఏమాత్రం సరిపోవడం లేదని, తక్షణమే 5 లక్షల రూపాయలు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ రంగన్న కోరారు. శనివారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో గార్లదిన్నె గ్రామంలోలి జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారుల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి.రంగన్న, సిపిఐ మండల కార్యదర్శి బిటి.చిన్నన్న, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.సత్తెన్న,సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాజీవ్, ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి కే.తిమ్మ గురుడు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని చెప్పి, నేడు మాట మార్చి ఇల్లు మీరే కట్టుకోవాలని ప్రభుత్వం లబ్ధిదారులను మోసం చేశారన్నారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కరోనా విపత్తు నుంచి విపరీతంగా ధరలు పెరిగినటువంటి నేపథ్యంలో జగనన్న కాలనీ లో నిర్మిస్తున్న ఇంటికి ఐదు లక్షల రూపాయలకు పెంచాలని, అదేవిధంగా జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు రోడ్లు,డ్రైనేజీలు, తాగినీటి, విద్యుత్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ఇచ్చే 1,80,000కు ఎమ్మిగనూర్ నియోజకవర్గ పరిధిలో ఎక్కడ కూడా జగనన్న ఇల్లు నిర్మించుకోవడానికి లబ్ధిదారులు ముందుకు రావడంలేదని ఈ సందర్భంగా వారు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జగనన్న కాలనీకి ఇంటికి ఐదు లక్షల పెంచకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

విశాలాంధ్ర-ఆదోనిటౌన్ : ధరల పెరుగుదల దృష్ట్యా ఇళ్ల నిర్మాణానికై ఏపీ ప్రభుత్వం ప్రకటించిన లక్ష ఎనభై వేలును ఐదు లక్షలకు పెంచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని న్యూ గాంధీనగర్లో సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్.సుదర్శన్ ,సహాయ కార్యదర్శి, ఏ. విజయ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న కాలనీ పేరుతో నిర్మిస్తున్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించలేదని ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే లక్ష ఎనభై వేలు కేవలం పునాదికే సరిపోతుందని మిగతా మొత్తాన్ని లబ్ధిదారులే భరించాల్సి వస్తుందన్నారు. ఈనెల 17 నుండి 30 తేదీ వరకు సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నామని, 30న మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేసి, ఫిబ్రవరి 6న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఫిబ్రవరి 22న విజయవాడలో మహా ధర్నా కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమాల్లో లబ్ధిదారులతోపాటు సీపీఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొత్తూరు ఈరన్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు సాబీర్ భాష, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు గిరిమల్లప్ప, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు అంజిత్ గౌడ్, నాయకులు పులిరాజు, హుసేని, ఈరన్న, గోపి, పరశురాం, వెంకటేష్ ,గిడ్డ తదితరులు పాల్గొన్నారు.